

హైదరాబాద్‌లోని యశోద దవాఖానలో చికిత్స పొందుతున్న బీఆర్‌ఎస్ పార్టీ అధినేత కేసీఆర్‌ను శుక్రవారం షాద్‌నగర్ మాజీ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ పరామర్శించారు.
- కొత్తూరు, డిసెంబర్ 15

# మహిళా సాధికారతకు పెద్దపీట

నందిగామ, డిసెంబర్ 15: మహిళా సాధికారతకు కేంద్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తున్నదని ఆల్ ఇండియా సహకార భారతి అధ్యక్షుడు దీననాథ్ ఠాకూర్ అన్నారు. మండల పరిధిలోని కన్హా శాంతివనంలో శుక్రవారం అఖిల భారత మహిళా సహకార మూడో సమ్మేళనం నిర్వహించారు. ఈ సమ్మేళనానికి 26 రాష్ట్రాల నుంచి మూడు వేల మంది మహిళలు వచ్చారు. కార్యక్రయానికి ఆ దీననాథ్ ఠాకూర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సహకార భారతి వివిధ సహకార సంఘాల సభ్యులకు శిక్షణ ఇస్తున్నదన్నారు. కార్యక్రమంలో వివిధ సహకార సంఘాలకు చెందిన మహిళా ప్రముఖులు పాల్గొని ఉత్పత్తి, మార్కెటింగ్‌లో తమ అనుభవాలను పంచుకున్నారు. అంతకు ముందు దాజి కమలేశ్ పాటిల్‌తో కలిసి ధ్యానంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో ఆల్ ఆండియా సహకార భారతి కార్యదర్శి ఉదయ్ జోషి, మహిళా ప్రముఖులు రేంది చందూర్‌నికర్, భాగ్యశ్రీ సాటే, భగవతి బల్దేవ, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఉపేందర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి నాగిళ్ల కుమార్ గుప్తా, సభ్యులు శ్రీనివాస్‌రెడ్డి, విఠల్‌గౌడ్, మల్లేశ్ పూజారి, ధీమా మల్లేశ్, శ్రీనివాస్‌చారి, దేపల్లి కుమార్‌గౌడ్, ఆంజనేయులు, సుమంత్‌కుమార్, ఉదయభాను, యాదగిరి, రమాదేవి, సరళాదేవి, శంకర్ పాల్గొన్నారు.



జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న ప్రతినిధులు

# డీసీసీబీని అగ్రస్థానంలో నిలిపేందుకు కృషి

**జిల్లా చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య**



రంగారెడ్డి, డిసెంబర్ 15 (నమస్తే తెలంగాణ) : ఉమ్మడి రంగారెడ్డి జిల్లా డీసీసీబీని తెలంగాణ రాష్ట్రంలోనే అగ్రస్థానంలో నిలబెట్టేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని జిల్లా చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య తెలిపారు. శుక్రవారం డీసీసీబీ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. రైతుల సంక్షేమానికి చిత్తశుద్ధితో కృషి చేస్తానని పేర్కొన్నారు. రైతులకు అవసరమైన గిడ్డంగులు, వాటర్ ప్లాంట్లు తదితర వాటి రుణాల మంజూరుకు కృషి చేయడంతో పాటు రైతుల సంక్షేమానికి సమగ్ర ప్రణాళిక రూపొందించి ముందుకెళ్లనున్నట్లు చెప్పారు. రంగారెడ్డి డీసీసీబీ చైర్మన్‌గా గతంలో వ్యవహరించిన బి.మనోహర్ రెడ్డి తాండూరు నియోజకవర్గ ఎమ్మెల్యేగా ఎన్నిక కావడంతో ఆయన స్థానంలో కొత్తకుర్మ సత్తయ్య బాధ్యతలు స్వీకరించారు.

## ఆలయ భూమి స్వాధీనం

చేవెళ్ల రూరల్, డిసెంబర్ 15 : అక్రమంగా రిజిస్ట్రేషన్ చేయించుకున్న ఆలయ భూమిని అధికారులు స్వాధీనం చేసుకున్నారు. మండలంలోని కుమ్మెర గ్రామంలో మహాదేవ స్వామి ఆలయ భూములు సర్వే నంబర్ 195లో 5 ఎకరాల 5 గుంటలు, 196లో 3 ఎకరాల 12 గుంటలు మొత్తం 8 ఎకరాల 17 గుంటల భూమిని కొందరు వ్యక్తులు అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. శుక్రవారం చేవెళ్ల తహసీల్దార్ కృష్ణ, ఆర్ఐ, దేవాదాయ శాఖ ఈవో నరేందర్, గ్రామ సర్పంచ్ భానూతేజ, ఉప సర్పంచ్ శ్రీనివాస్, గ్రామస్తులు గోపాల్, లక్ష్మీనారి, శ్రీశైలం, రాములు, అనిల్ కుమార్, హరికృష్ణ, మల్లారెడ్డి సమక్షంలో అక్రమ రిజిస్ట్రేషన్‌ను రద్దు చేసి స్వాధీనం చేసుకున్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

షెడ్లు లీజ్‌కు ఇవ్వబడును
తక్కుగూడ ORR కు, శ్రీశైలం హైవే కు అతిదగ్గరలో ఉన్న కందుకూర్ మండలం జైత్వారం నందు 30 వేల Square ఫీట్స్ గల మూడు షెడ్లు ఉన్నాయి ఒక్క షెడ్ యొక్క విస్తీర్ణం 10 వేల Square ఫీట్‌లు ఉన్న షెడ్లు లీజ్‌కు ఇవ్వబడును.
—: సంప్రదించవలసిన నెంబర్లు :—
9440698772
7989508191

WANTED
★Wanted Data Entry Operators/ Electricians at Tukkuguda. Salary: Rs.10,000/- to 18,000/- per month. Call: 8143977213.
NT-320786

★రామకృష్ణ గ్రూపు (A.P., న్యూఢిల్లీ No.1) శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల/పేషెంట్ల సేవకు ఇంటి/వంటపని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లు 12/24 గంటల డ్యూటీ కొరకు కావలెను. ఏజెంట్లకు 5 వేలు కమీషన్. 9281452762, 9515108830.
NT-314474

పూజారి కావలెను
★సాయిబాబ దేవాలయంలో నిత్య పూజలు చేయుటకు పూజారి కావలెను. మంచి జీతంతో పాటు వసతి కల్పించబడును. గ్రా|| మైల్వార్, మం|| బషీరాబాద్, జిల్లా VKB. సంప్ర: 9248186695.
NT-317022

గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

# ఆవిష్కరణలకు వేళాయె..

- ఈ నెలలో వైజ్ఞానిక ప్రదర్శనల నిర్వహణకు విద్యాశాఖ కార్యాచరణ
- భావి శాస్త్రవేత్తలుగా ఎదిగేందుకు దోహదపడనున్న ప్రదర్శనలు
- ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు సదవకాశం



రంగారెడ్డి, డిసెంబర్ 15 (నమస్తే తెలంగాణ) : 'పాఠశాల స్థాయి నుంచే విద్యార్థుల్లోని శాస్త్రీయ నైపుణ్యం వెలికి తీసేందుకు 'వైజ్ఞానిక ప్రదర్శన'లు ముఖ్య వేదికలుగా నిలుస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఈ విద్యా సంవత్సరంలో డిసెంబర్ నెలలో ప్రదర్శనలను నిర్వహించేందుకు విద్యాశాఖ సన్నాహాలు చేస్తున్నది. ఈ మేరకు ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు నూతన ఆవిష్కరణలను ప్రోత్సహించే దిశగా విద్యార్థులను సన్నద్ధులను చేస్తున్నారు. ప్రాథమిక, ఉన్నత పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు ఆవిష్కరణల్లో అవకాశం కల్పిస్తున్నారు. జిల్లాలో ప్రభుత్వ, ప్రైవేట్‌కు చెందిన ఉన్నత పాఠశాలలు 1300 వరకు ఉండగా.. ఈ నెలలో ప్రదర్శనలను నిర్వహించే దిశగా చర్యలు తీసుకుంటున్నారు.'

**ఈసారి నిర్దేశించిన అంశాలివే..**

ప్రతి సంవత్సరం ఓ అంశాన్ని ఇచ్చి అందుకు అనుగుణంగా ప్రాజెక్టులకు రూపకల్పన చేస్తున్నారు. ఈ ఏడాది పర్యావరణానికి పెద్ద పేట వేసి 'సైన్స్ అండ్ టెక్నాలజీ ఫర్ సొసైటీ' అనే అంశాన్ని ప్రధానంగా నిర్దేశించగా.. ఉప విభాగాలుగా ఆరోగ్యం, లైఫ్ స్టైల్ ఫర్ ఎన్విరాన్‌మెంట్, వ్యవసాయం, కమ్యూనికేషన్, ట్రాన్స్‌పోర్ట్, కంప్యూటేషనల్ థింకింగ్‌కు అనుగుణంగా ఆవిష్కరణలను ప్రదర్శించాల్సి ఉంటుంది. విద్యార్థులు రూపొందించే నూతన ఆవిష్కరణలతో పాటు ఉపాధ్యాయులు సైతం నూతన ఆవిష్కరణలతో బోధన సామగ్రిని ప్రదర్శించేందుకు అవకాశం ఉంటుంది. వైజ్ఞానిక ప్రదర్శనకు విద్యార్థి వెంట ఒక గైడ్ ఉపాధ్యాయుడు మాత్రమే హాజరు కావాల్సి ఉంటుంది. జూనియర్ విభాగంలో 6 నుంచి 8వ తరగతి చదివే విద్యార్థులు, సీనియర్ విభాగంలో 9 నుంచి 12వ తరగతి అభ్యసించే వారు పాల్గొనవచ్చు. ప్రతి పాఠశాల నుంచి 3 నుంచి 5 అంశాలపై ప్రదర్శన ఇవ్వాల్సి ఉంటుంది.

### విద్యార్థులకు మంచి అవకాశం



వినూత్న ఆలోచనలతో నూతన ఆవిష్కరణలు రూపొందించేందుకు విద్యార్థులకు ఇది మంచి అవకాశం. ప్రాజెక్టుల రూపకల్పనతో విద్యార్థులు కొత్త విషయాలను నేర్చుకునేందుకు అవకాశం కలుగుతుంది. ఈ నెల చివరలో నిర్వహించే వైజ్ఞానిక ప్రదర్శనలను ఆఫ్‌లైన్ లేదా ఆన్‌లైన్ ద్వారా నిర్వహిస్తారా? అనే దానిపై ఉన్నతాధికారుల నుంచి స్పష్టత రావాల్సి ఉన్నది. ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలకు చెందిన ఉపాధ్యాయులు ఇందులో పాల్గొనేలా యాజమాన్యాలు ప్రోత్సహించాలి. **- వై.శ్రీనివాస రావు, జిల్లా సైన్స్ అధికారి, రంగారెడ్డి జిల్లా**

### మూడు దశల్లో పోటీల నిర్వహణ

సామాజిక సమస్యలకు పరిష్కారం చూపేలా విద్యార్థుల ఆలోచనలను కార్యరూపంలోకి తీసుకొచ్చేందుకు విద్యాశాఖ ఈ వైజ్ఞానిక ప్రదర్శలను నిర్వహిస్తున్నది. ప్రాజెక్టుల రూపకల్పనకు ఆర్థిక సహకారం అందించడంతోపాటు జిల్లా నుంచి జాతీయ స్థాయి వరకు పోటీలు నిర్వహించి, అవార్డులు ఇస్తూ ప్రోత్సహిస్తున్నది. ఈ పోటీలను మూడు దశల్లో నిర్వహించనున్నారు. ముందుగా పాఠశాల, మండల స్థాయిలో నిర్వహిస్తారు. ఆ తర్వాత జిల్లా స్థాయిలో నిర్వహించి, రాష్ట్ర స్థాయి పోటీలకు పంపిస్తారు. అక్కడ నిర్వాహకులు ప్రాజెక్టులను జాతీయ స్థాయికి ఎంపిక చేస్తారు. చివరి దశలో విజేతలను ప్రకటిస్తారు. విద్యార్థుల మేధస్సును వెలికితీసేందుకు ఏటా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమం ఎంతో దోహదపడుతున్నది.

# గంజాయి రవాణాపై ఉక్కుపాదం



వివరాలు వెల్లడిస్తున్న డీసీపీ జగదీశ్వర్‌రెడ్డి, స్వాధీనం చేసుకున్న గంజాయి

- రూ.5.50లక్షల విలువ చేసే 100 కిలోల గంజాయి స్వాధీనం
- కారు, స్కూటీ సీజ్
- పోలీసుల అదుపులో ఇద్దరు నిందితులు
- వివరాలు వెల్లడించిన రాజేంద్రనగర్ డీసీపీ జగదీశ్వర్‌రెడ్డి

మొయినాబాద్, డిసెంబర్ 15 : హైదరాబాద్‌లో విక్రయించేందుకు పరాయి రాష్ట్రం నుంచి ఓ వాహనంలో గంజాయి వస్తున్నదని పోలీసులకు సమాచారం అందింది. దీంతో వెంటనే పోలీసులు ఆ వాహనాన్ని వెంబడించి పట్టుకున్నారు. ఈ ఘటన మొయినాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని సురంగల్ గ్రామ రెవెన్యూ పరిధిలో శుక్రవారం తెల్లవారు జామున జరిగింది. రాజేంద్రనగర్ డీసీపీ జగదీశ్వర్‌రెడ్డి, అడిషనల్ డీసీపీ రష్మీతెర్మల్, చేవెళ్ల ఏసీపీ ప్రశాంత్‌రెడ్డితో కలిసి శుక్రవారం మొయినాబాద్ పోలీస్ స్టేషన్‌లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి వివరాలను వెల్లడించారు. రాజస్థాన్ రాష్ట్రం బికవీర్ జిల్లా ప్రతాప్ బస్లీకి చెందిన బాఫర్ ఖాన్ అనే వ్యక్తి మేడ్చల్‌లోని సెయింట్ కెనెడి స్కూల్ దగ్గర ప్లాట్ నంబర్ 34లో నివాసం ఉంటూ డ్రైవర్‌గా పని చేస్తున్నాడు. అతను ఒరిస్సా రాష్ట్రంలోని రాయఘాడ్ జిల్లా పదంపూర్‌లో ఉండే మనోజ్ అనే వ్యక్తి నుంచి ఈ నెల 13న రూ.5.50 లక్షల విలువ చేసే 100 కేజీల గంజాయిని కొనుగోలు చేసి తన కారులో తీసుకుని రాజస్థాన్ నుంచి హైదరాబాద్‌కు బయలుదేరాడు. హైదరాబాద్‌లోని దూల్‌పేటలో నివాసం ఉండే సునీల్‌సింగ్‌కు కిలో రూ.1000 చొప్పున ఎక్కువ ధరకు అమ్మడానికి ఒప్పందం చేసుకున్నాడు. హైదరాబాద్‌కు చేరుకున్న తర్వాత ముందుగానే చేసుకున్న ఒప్పందం ప్రకారం సునీల్‌సింగ్‌కు గంజాయిని అప్పగించడానికి ఫోన్ చేయగా అందుబాటులో లేనని వేరే చోట ఉన్నానని సునీల్ సింగ్ చెప్పాడు. మొయినాబాద్ మండల పరిధిలోని సురంగల్ గ్రామ రెవెన్యూలో ఉన్న ఏఎంఆర్ వెంచర్‌లో 150 గజాల స్థలంలో కొత్తగా నిర్మిస్తున్న ఒక గది వద్ద తమ తమ్ముడు నితేశ్‌సింగ్, బావమరది వినేష్‌సింగ్ అందుబాటులో ఉంటారని వారికి మనం చేసుకున్న ఒప్పందం ప్రకారం గంజాయిని అప్పగించాలని సునీల్‌సింగ్ చెప్పాడు.

**కారును అనుసరిస్తూ..**

బాఫర్ ఖాన్ హైదరాబాద్ నుంచి మొయినాబాద్‌లోని సురంగల్‌లో ఉన్న ఏఎంఆర్ వెంచర్‌కు రావడానికి ముందే పోలీసులకు సమాచారం అందింది. అయితే లాండ్ ఆర్డర్ పోలీసులు, నార్కోటిక్ సెల్ పోలీసులు హైదరాబాద్ నుంచి కారును అనుసరిస్తూ వచ్చారు. శుక్రవారం తెల్లవారు జామున 5 గంటల వరకు సురంగల్‌లో ఉన్న ఏఎంఆర్ వెంచర్ వద్దకు చేరుకున్నాడు. అక్కడ కారుతో బాఫర్ ఖాన్, స్కూటీ మీద నితేశ్ సింగ్‌లు అనుమానస్పదంగా వ్యవహరిస్తున్నారు. వెంటనే పోలీసులు వారిని అదుపులోనికి తీసుకుని కారును చెక్ చేయగా 50 గంజాయి ప్యాకెట్లు (ఒక్కోటి 2 కిలోలు) కనిపించాయి. దీంతో పోలీసులు వారిని అదుపులోనికి తీసుకుని మొయినాబాద్ పోలీసు స్టేషన్‌కు తీసుకొచ్చారు. మొయినాబాద్ తహసీల్దార్ గౌతం సమక్షంలో పంచనామ నిర్వహించారు. వారి నుంచి 100 కిలోల గంజాయితో పాటు షిఫ్ట్ డిజైర్ కారు, ఒక స్కూటీ, రెండు మొబైల్ ఫోన్‌లు స్వాధీనం చేసుకొన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని డీసీపీ తెలిపారు. అదుపులోనికి తీసుకున్న ఇద్దరిని రిమాండ్‌కు తరలించామని చెప్పారు. గంజాయి పట్టుకుని కేసును ఛేదించడంలో కృషి చేసిన సీఐ ఏవీ రంగా, సిబ్బందిని డీసీపీ ప్రత్యేకంగా అభినందించారు.